https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 02 సంచిక : 87 ఆదివారం 2-08-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం

Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో
నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా
రాయాలని కోరుకుంటున్నారా?

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో
పనిచేసేందుకు విలేఖరులు కావలెను...
మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు
9989788438, 9505485656.

## స్వాతంత్య్రం అంటే అపరిమిత స్వేచ్ఛ కాదు

### ఎన్ఎస్ఏ అజిత్ డోభాల్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జులై 1



నీట్ పేపర్ లీక్‌పై జెన్ జీ నిరసనల నేపథ్యంలో జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ డోభాల్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్య్రం అంటే ఇష్టారీతిన వ్యవహరించగలిగే అపరిమిత స్వేచ్ఛ కాదని అన్నారు. పూణెలో హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా లోకమాన్య తిలక్ జాతీయ అవార్డు స్వీకరించిన అనంతరం డోభాల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర పోరాటం నాటి త్యాగాలు, విలువలకు యువత ప్రతిబింబంగా నిలవాలని అన్నారు. వ్యక్తులకు స్వేచ్ఛతో పాటు సమాజం, దేశం విషయంలో బాధ్యతలు కూడా ఉంటాయన్న విషయాన్ని అర్థం చేసుకోవాలని అన్నారు. 'భారత్ గతంలో కూడా ఇలాగే ఉండేదని కొందరు యువత అనుకుంటూ ఉండవచ్చు. లేదా స్వాతంత్య్రం అంటే ఇష్టారీతిన వ్యవహరించగలిగే అపరిమిత స్వేచ్ఛ అని పొరపాటుపడుతూ ఉండొచ్చు. కానీ స్వాతంత్రం అంటే అది కాదు' అని అన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛతో పాటు దేశం పట్ల బాధ్యత కూడా కలిగి ఉండాలని సూచించారు. స్వాతంత్ర సమర యోధుడు బాల గంగాధర్ తిలక్ జీవితం నుంచి యువత స్ఫూర్తి పొందాలని సూచించారు. 'ఆయన చెప్పిన విషయాల గురించి యువత లోతుగా ఆలోచించాలి. భారత భవిష్యత్తు, జాతి నిర్మాణం గురించి ఆయనకున్న ఆలోచనల గురించి తెలుసుకోవాలి' అని అన్నారు. అవార్డు ప్రదానం సందర్భంగా హోం మంత్రి అమిత్ షా అజిత్ డోభాల్‌పై ప్రశంసలు కురిపించారు. భారత విదేశాంగ విధానం, జాతీయ భద్రతా విధానాలను ఆయన బలోపేతం చేశారని అన్నారు. జాతీయ భద్రతకు సంబంధించి ప్రధాని తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక డోభాల్ పాత్ర, సూచనలు ఉంటాయని అన్నారు. చరిత్రలో డోభాల్‌కంటూ ఒక బంగారు పేజీ ఉంటుందని వ్యాఖ్యానించారు.

## భోగాపురం విమానాశ్రయం ప్రారంభం

**మోదీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం**

**ఉత్తరాంధ్రకు అంతర్జాతీయ గేట్వే**

**బొబ్బిలి వీణతో ప్రధానికి సత్కారం**

**థింసా నృత్యం ప్రత్యేక ఆకర్షణ**



**భోగాపురం, ఆగస్టు 1:** రాష్ట్రంలోనే అతి పెద్ద అంతర్జాతీయ విమానాశ్రయం ఆవిష్కృతమైన వేళ...ఉత్తరాంధ్రకు ఉత్సవ కళ వచ్చింది. నేల ఈనిందా... అన్నట్టు భోగాపురానికి జనం పోటెత్తారు. రూ.5,000 కోట్ల వ్యయం..అతి తక్కువ సమయంలో నిర్మాణం... ఆధునిక హంగులు, అందమైన సొబగులతో సిద్ధమైన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఘనంగా టేకాఫ్ తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా శనివారం ప్రారంభోత్సవం జరుపుకొంది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక ఉత్సవంలా నిర్వహించింది. ప్రారంభోత్సవం రోజే రన్‌వే...పలు ప్రైవేటు విమానాలు, హెలికాప్టర్లతో సందడిగా కనిపించింది. ఉత్తరాంధ్ర యువత భవిష్యత్తు ఎలా ఉండబోతుందో చూపించేందుకు అక్కడి ప్రజలను రెండు వేల బస్సుల్లో భోగాపురం తీసుకువచ్చారు. ఉదయం 6 గంటల నుంచి ప్రారంభమైన జన ప్రవాహం..ప్రతి అర గంటకూ పెరుగుతూ మధ్యాహ్నం 11 గంటల నాటికి రెండు లక్షలకు దాటిపోయింది. 12 గంటల నాటికి 3 లక్షలకు పైగా చేరుకుంది. సభ ముగిసే సమయానికి 3.50 లక్షల మంది హాజరయ్యారని ఇంటెలిజెన్స్ వర్గాలు అంచనా వేశాయి. భోగాపురం మొత్తం పండుగ వాతావరణమే కనిపించింది. భూములు ఇచ్చినందుకు తమ జీవితాలు బాగు పడుతున్నాయని స్థానిక ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేశ్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రసంగిస్తున్నప్పుడు సభికులు పలుమార్లు చప్పట్లతో తమ స్పందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం మొత్తం విజయవంతం కావడంతో అటు ప్రధాని, ఇటు సీఎం చంద్రబాబు సంతృప్తి వ్యక్తంచేశారు. జిల్లా అధికార యంత్రాంగాన్ని, మూడు జిల్లాల నాయకులను ముఖ్యమంత్రి ప్రశంసించారు. వాస్తవానికి 2.10లక్షలు మంది వస్తారని ఊహించారు. అంతకుమించి.. తరలిరావడంతో జాతీయ రహదారినుంచి ఫ్లైఓవర్ మీదుగా విమానాశ్రయానికి వెళ్లే మార్గంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువై వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. దీంతో వెనుకనున్న వాహనాల్లోని ప్రజలు మూడు కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వచ్చి సభా ప్రాంగణముందే ఉండిపోయారు. తరువాత వచ్చే వాహనాలు సకాలంలో ప్రాంగణంలోనికి చేరుకోలేక

మిగతా 2లో...

## ధరణి అక్రమాలపై ఉక్కుపాదం..

**ఫాస్ట్‌ట్రాక్ విచారణ: మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్, ఆగస్టు 01:** గత ప్రభుత్వ హయాంలో 'ధరణి' పోర్టల్ వేదికగా జరిగిన భూ అక్రమాలపై ప్రభుత్వం తీవ్రస్థాయిలో దృష్టి సారించిందని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. త్వరలోనే ఫాస్ట్‌ట్రాక్ విచారణ ద్వారా బాధ్యులపై ఉక్కుపాదం మోపుతామని తెలిపారు. విలేకరులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. ధరణి నుంచి నేటి 'భూభారతి' వరకు జరిగిన ప్రతి లావాదేవీపై సమగ్ర విచారణ జరుపుతామని, పేదల భూములను కాజేసిన ఎంతటివారినైనా వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం కొత్తగా ఒక్క అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితా (గ్రాతీశీష్ట్రబఎఓవస ాఇఱర) లో చేర్చలేదని, గతంలో పెట్టిన జాబితాపై సమగ్ర పరిశీలన జరుగుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 276 గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని వెల్లడించారు. ఇకపై ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేకమైన 'భూధార్' సంఖ్యను కేటాయించనున్నట్లు తెలిపారు.

మిగతా 2లో...

## తెలంగాణ రైజింగ్.. కొత్త శిఖరాలకు రాష్ట్రం

**సీఎం రేవంత్ రెడ్డి**



2

## ఇథనాల్ బ్లెండింగ్ లేకపోతే పెట్రోల్ ధర రూ.125కు చేరేది: కేంద్రం

2

## పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్ దెబ్బతింటోంది

**పటిష్ట చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలం : రాహుల్ గాంధీ**

**పరీక్షల రద్దుతో కుటుంబాలు తీవ్ర వేదన అనుభవిస్తున్నాయని వ్యాఖ్య**

**విద్యా వ్యవస్థలో సంస్కరణలు అవసరమని పిలుపు**



**న్యూఢిల్లీ, ఆగస్టు 1 :** దేశంలోని విద్యా వ్యవస్థ, పేపర్ లీకేజీ ఘటనలపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దుతో విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రుల బాధ కంటే పెద్ద వేదన మరొకటి ఉండదని రాహుల్ గాంధీ అన్నారు. ప్రతి విద్యార్థి వెనుక ఒక కుటుంబం ఉంటుందని, పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దు కారణంగా వారి ఎన్నో సంవత్సరాల కృషి ఒక్కసారిగా వృథా అవుతోందని పేర్కొన్నారు. నిజాయితీగా చదువుకోవాలని విద్యార్థులకు చెబుతున్నప్పటికీ, వ్యవస్థ మాత్రం వారిపట్ల నిజాయితీగా వ్యవహరించడం లేదని రాహుల్ గాంధీ విమర్శించారు. పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. పేపర్ లీకేజీలతో నష్టపోయిన విద్యార్థులను లేదా వారి ..

మిగతా 2లో...

## కాళేశ్వరం భద్రతే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యం

**ఉత్తమ్ కుమార్ రెడ్డి**



2

**పెద్దపల్లి, ఆగస్టు 1:** బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో నిర్మాణ లోపాల వల్లే సమస్యలు తలెత్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. పెద్దపల్లిలో జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టు, ఎల్లంపల్లి ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్ఆర్ఎస్పి,

మిగతా 2లో...

## 'కొలీజియం' వ్యవస్థ నిర్ణయాల్లో పారదర్శకత లోపిస్తోంది..

### సుప్రీంకోర్టు జడ్జి కీలక వ్యాఖ్యలు..



**న్యూఢిల్లీ, ఆగస్టు1 :** న్యాయమూర్తులను నియమించే 'కొలీజియం' వ్యవస్థ నిర్ణయాల్లో పారదర్శకత లోపిస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ఆందోళన వ్యక్తం చేశారు. కొలీజియం తీసుకునే నిర్ణయాల వెనుక గల కారణాలను బహిరంగపరచకపోవడం వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని అన్నారు. అర్హత లేని వ్యక్తులు న్యాయవ్యవస్థ లోకి ప్రవేశించడానికి దారితీస్తుందని ఆయన హెచ్చరించారు. శనివారం ఢిల్లీలో విధి థింక్-ట్యాంక్ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో జస్టిస్ ఉజ్జల్ భుయాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ప్లేటో నుంచి బెంతమ్ వరకు అందరూ చెప్పినట్లు.. కోర్టులలో ఏం జరుగుతోంది? తమ న్యాయమూర్తులు ఎవరు? వారు ఎలాంటి తీర్పులు ఇస్తున్నారు? అని తెలుసుకునే పూర్తి హక్కు దేశ పౌరులకు ఉంది. ఈ సమాచారమంతా ప్రజలకు అందుబా టులో ఉండాలి. 2023లో సౌరభ్ కిర్పాల్‌ను ఢిల్లీ హైకోర్టు జడ్జిగా సిఫార్సు చేసినప్పుడు కొలీజియం చాలా స్పష్టమైన కారణాలను వెల్లడించింది'.. 'అయితే, సౌరభ్ కిర్పాల్‌ను కొలీజియం సిఫార్సు చేసి మూడేళ్లు గడిచినా ఆయన నియామకం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. కారణాలను వెల్లడించక పోవడం వల్ల సమర్థులైన, నిజాయితీ గల న్యాయమూర్తులకు అన్యాయం జరుగుతుంది.

## పెద్దసూరారంలో అభివృద్ధికి ఊతం

**అభివృద్ధి పనులను సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి**

**సబ్‌స్టేషన్, సీసీ రోడ్లకు కీలక ప్రకటనలు**

**మహిళా సంఘాలకు రూ.2.5 కోట్ల రుణాలు**

**ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతం చేయాలని ఆదేశం**



**నల్లగొండ, ఆగస్టు 1** నల్లగొండ మండలం పెద్దసూరారం గ్రామపంచాయతీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శనివారం సమీక్షించారు. అనంతరం గ్రామస్తులతో సమావేశమై గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రకటనలు చేశారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా రూ.20 వేల కోట్ల వ్యయంతో రోడ్లు, భవనాల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణ ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని చెప్పారు. పెద్దసూరారం గ్రామానికి కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. సెప్టెంబర్ నెలలో శంకుస్థాపన చేసి మూడు నుంచి నాలుగు నెలల్లో నిర్మాణాన్ని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి కూడా ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి చెప్పారు. పెద్దసూరారం మహిళా సంఘాలకు ఆగస్టు 15న రూ.2.5 కోట్ల రుణాల చెక్కులు అందజేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాలు చిన్న పరిశ్రమ లు, రైస్‌మిల్లులు వంటి ఉపాధి ఆధారిత సంస్థలను ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. చిన్నసూరారం-పెద్దసూరారం మధ్య రైస్‌మిల్లు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని, నల్లగొండ, కనగల్, తిప్పర్తి మండలాల్లో కూడా రైస్‌మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు.

# మంత్రిపై దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

### హెచ్చరించిన కాంగ్రెస్ నాయకులు..



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 01, (మన సమాజం):**
క్యాతనపల్లి మున్సిపాలిటీలో రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు స్థానిక ఏడవ వార్డు జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు వద్ద ఉన్న కల్వర్టు వరద ప్రవాహానికి కొట్టుకుపోవడంతో పరిశీలించిన రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాటలను సోషల్ మీడియా వేదికగా వక్రీకరించిన బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి యాకూబ్ అలీ, నాయకులు మెట్ట సుధాకర్ మండిపడ్డారు. స్థానిక నాయకులతో కలిసి శనివారం కల్వర్టును పరిశీలించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. చెన్నూరు నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మంత్రి వివేక్ వెంకటస్వామి నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. స్థానిక ఏడవ వార్డుతో పాటు గద్దెరాగడి, దుబ్బపల్లి గ్రామ ప్రజలకు సౌకర్యార్థంగా కల్వర్టు నిర్మించి సర్వీస్ రోడ్ ఏర్పాటు కొరకు నివేదికను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం కొరకే మంత్రి ఫోటో ప్రేరణ పై ప్రత్యేకంగా మాట్లాడినట్లు గుర్తు చేశారు. పాలకవర్గంలో ఉన్న చైర్మన్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు అభివృద్ధిపై దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి మంత్రితో చర్చలు జరపాలే తప్ప అసత్య ప్రచారాలు చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేయొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్, బీమా మల్లేష్, కూతురు ప్రభాకర్, దాముఖ శిరీష, మాజీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, నాయకులు పొలం సత్యనారాయణ, శ్రీనివాస్, గోపురాజం, సత్యనారాయణ, ప్రేమ్ సాగర్, శివ, మహిళా నాయకురాలు సృజన పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వత్తాసు పలుకుతుంది

### - బోడెంకి చందు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి



**మన సమాజం/చెన్నూరు:**
కార్మిక చట్టాలను కాల రాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం వత్తాసు పలుకుతూ కార్మికుల ఉసురు తీస్తున్నారని రైతు సంఘం జిల్లా కార్యదర్శి బోడెంకి చందు పేర్కొన్నారు. శనివారం రోజున చెన్నూరు పట్టణ కేంద్రంలో సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10న జైలు బరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత వ్యవసాయ రంగంలోకి బిజెపి ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని, జీరో సుంకాలతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీస్తున్నారని, కార్మిక వర్గం స్వాతంత్రం రాక ముందే పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు రద్దుచేసి దేశంలో పెట్టుబడిదారులకు, కార్పొరేట్లకు లాభాలను చేకూర్చడం కోసం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను కేంద్రం తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. కేంద్రంలో యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో ఉన్నప్పుడు వామపక్షాల పోరాట ఫలితంగా"మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటి చట్టం" అమలు చేయబడ్డదని, నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించి దీని స్థానంలో"వికసిత్ భారత్ గ్రామ్ జీ"(వి బి జి,రామ్ జీ) మార్పు చేయడమే కాక, రాష్ట్రాల వాటా 10శాతం నుండి 40శాతం నిధులను భరించాలని రాష్ట్రాల మీద భారం వేసిందని, కేంద్ర ప్రభుత్వం రానున్న రోజుల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనిని ఎత్తివేయాలని కుట్రతోనే ఈ విధమైన చట్టాన్ని అమలు చేస్తుందని, దానికి ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలకు వత్తాసు పలుకుతుందని ఆయన ఆరోపించారు. కేంద్రం అవలంభిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి రాష్ట్రంలోని ప్రతీ మండల కేంద్రంలో ఈ నెల 10న కేంద్ర కమిటీ పిలుపు మేరకు జైల్ భరో కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు, రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చందు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఉమారాణి, కరింభీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కృష్ణమాచారి, సమ్మక్క, కార్మిక సంఘాల నాయకులు యామిని, మల్లికార్జున్, గట్టక్క, మౌనిక, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో విషాదం

- **గ్రామ పంచాయతీ సిబ్బందితో అధికారి గడ్డి మందు పిచికారి**
- **అవయవాలు దెబ్బతిని వ్యక్తి మృతి**
- **న్యాయం చేయాలని కుటుంబసభ్యుల డిమాండ్**



**మన సమాజం/చెన్నూరు:**
మండలంలోని ముత్తేరావ్ పల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. పొట్టకూటి కోసం ఎంచుకున్న వృత్తిలో పంచాయతీ అధికారి విషాన్ని నింపి ఓ ప్రాణాన్ని బలి తీసుకున్న సంఘటన గ్రామంలో తీవ్ర కళకళం రేపింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న జాడి ప్రవీణ్(37)తో పంచాయతీ కార్యదర్శి కొద్ది రోజుల క్రితం నిషేధిత గడ్డి మందును గ్రామంలో పిచికారి చేయించగా, మరునాడే ప్రవీణ్ తీవ్ర అస్వస్థతకు లోనయ్యాడని, వైద్యం కోసం చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లగా, ప్రవీణ్ ఆరోగ్య పరిస్థితి మరింత క్షీణించిందని, దానితో మంచిర్యాలలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రిలో వైద్యం చేయిస్తుండగా గడ్డి మందు ప్రభావంతో ప్రవీణ్ రెండు కిడ్నీలు, ఊపిరితిత్తులు పాడైనట్లు వైద్యులు ధ్రువీకరించారని, శనివారం రోజున ప్రవీణ్ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ప్రవీణ్ మృతినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విధుల పేరున విషాన్ని పిచికారి చేయించిన పంచాయతీ కార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కుటుంబసభ్యులు డిమాండ్ చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రవీణ్ మృతదేహన్ని చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చగా, కుటుంబ సభ్యుల ద్వారా పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ఇదిలా ఉండగా గడ్డి మందును ప్రభుత్వం నిషేదించినప్పటికీ ఫర్టిలైజర్ షాపుల్లో అమ్మకాలు నిర్వహించడం ఏంటని, అమ్మకాలను నిరోదించాల్సిన అధికారులు వారికి కొమ్ము కాస్తున్న కారణంగానే గడ్డి మందుల అమ్మకాలు సజావుగా సాగుతూ అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, గడ్డి మందు అమ్మకాలు నిర్వహిస్తున్న వ్యాపారులను, వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం..

### జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె. శ్రీకాంత్



**ములుగు జిల్లా ఆగస్టు 1**
ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం సమకూర్చుకోవచ్చని ములుగు జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె శ్రీకాంత్ అన్నారు. శనివారం వెంకటాపూర్ మండలంలోని నారాయణపూర్, అడవి రంగాపూర్, ములుగు మండలంలోని కాసిందేవిపేట గ్రామాలలోని రైతులు సాగు చేసిన ఆయిల్ ఫామ్ తోటలను ఉద్యాన శాఖ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో క్షేత్ర పరిశీలన చేసి రైతులకు ఆయిల్ ఫామ్ తోటల సాగుపై, ఆయిల్ ఫామ్ మొక్కలకు వచ్చే తెగులు మరియు చీడ పీడలపైన రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె.శ్రీకాంత్ మాట్లాడుతూ,ఎల్ నినో నేపథ్యంలో ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని, ఆయిల్ ఫామ్ తోటల సాగు రైతులకు మంచి ఆదాయాన్ని అందిస్తుందని తెలిపారు అంతర పంటల సాగు కూడా ఈ పంట ఎంతో అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎటువంటి నష్టం వాటిల్లదని, ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలను అందిస్తుందని, కోతులు పక్షుల బెడద ఉండదని ఆల్పా సాగుపై రైతులు ముందుకు రావాలని ఈ తోటలను సాగు చేసి అధిక ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె ఎన్ బయో సైన్సెస్ ప్రతినిధులు ప్రశాంత్, నవీన్, రైతులు ఆకుల దేవేందర్,ఆకుల రామన్న, సిద్దూరి కొమురయ్య, జక్కుల ఐలయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ముంపు ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



**మంగపేట ఆగస్టు 1**
గోదావరి ముంపు ప్రాంత ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు.శనివారం మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు,జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, ఐటిడిఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంగపేటలో గోదావరి వరద ప్రవాహాన్ని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మంగపేట గోదావరి కరకట్ట నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి,బ్యాక్వాటర్ ప్రభావంతో ముంపునకు గురయ్యే ప్రాంతాలకు చెందిన 28 కుటుంబాల 112 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి నదిలో వరద ప్రవాహం క్రమంగా పెరుగుతున్నందని,నది పరివాహక ప్రాంతాల్లోకి వరద నీరు చేరే అవకాశం ఉందని మంత్రి తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్ పి మనన్ భట్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్,మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి,ఆర్డీవో కృష్ణవేణి,డిపిఓ వెంకయ్య,తహసిల్దార్ తోట రవీందర్, ఎం పిడిఓ బద్రూ, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ దరఖాస్తు గడువు పొడిగింపు..




**ములుగు ఆగస్టు 1**
జవహర్ నవోదయ విద్యాలయంలో 2027- 28 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తు తేదీ గడువును ఆగస్టు -7 తేదీ వరకు పొడిగించినట్లు మామునూర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్.ప్రవీణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేకపోయినా అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# ఆర్యవైశ్య యువత సంక్షేమం కొరకు శ్రమిస్తా: శ్రీకర్ గుప్తా




**నిజాంపేట్**
తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ యువజన విభాగం ఉపాధ్యక్షుడిగా ప్రగతినగర్ కు చెందిన నంగునూరు శ్రీకర్ గుప్తా ను నియమించినట్లు రాష్ట్ర కార్యవర్గం శనివారం ప్రకటించింది. ఈ సందర్భంగా నియామక పత్రం అందుకున్న అయన మాట్లాడుతూ తనను నియమించినందుకు చాలా సంతోషంగా, గౌరవంగా భావిస్తున్నానని,ఎంతో నమ్మకం మరియు విశ్వాసంతో ఈ బాధ్యతను అప్పగించిన ఆర్యవైశ్య మహాసభ పెద్దలకు, గౌరవ నాయకత్వానికి మరియు సహచర సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వైశ్య సమాజ అభివృద్ధికై, యువత సంక్షేమం సాధికారతకై శక్తివంచన లేకుండా నిబద్ధత, నిజాయితీ, సమర్పణ భావంతో సేవలందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఆయన అన్నారు.



## నా దృష్టిలో వారే నిజమైన సూపర్‌స్టార్స్

సోషల్ మీడియాలో ట్రోలింగ్ కారణంగా గత కొంతకాలంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ, మౌనంగా భరించిన బుట్టబొమ్మ పూజా హెగ్డే, తాజాగా నోరు విప్పింది. తనపై వస్తున్న నెగెటివిటీకి చెక్ పెడుతూ, ట్రోలర్స్‌కి సరైన సమాధానం ఇచ్చింది. 'నాకు ఇన్‌స్టాలో 30 మిలియన్ల కంటే ఎక్కువమంది ఫాలోవర్లున్నారు. అంతమాత్రాన నా సినిమా విడుదలైతే వారంతా టికెట్లు కొంటారని అనుకోవడం పొరపాటు. సోషల్ మీడియా ఫాలోయింగ్ అనేది జస్ట్ నంబర్ అంతే. అది సినిమా విజయంపై ఏ మాత్రం ప్రభావం చూపలేదు. ఇండస్ట్రీలో కొంతమందికి సోషల్ మీడియాలో కేవలం 5 మిలియన్ల ఫాలోవర్లే ఉంటారు. కానీ థియేటర్లలో వారికి ఉండే క్రేజ్ నెక్స్ట్ లెవల్. వారి సినిమాలు బాక్సాఫీస్ వద్ద వందల కోట్ల కలెక్షన్లు రాబడతాయి. నా దృష్టిలో వారే నిజమైన సూపర్‌స్టార్స్. దీన్ని బట్టి నేను చెప్పేదేంటంటే.. నాలాంటి హీరోయిన్లకు ప్రేక్షకులే ముఖ్యం. ఏమాత్రం ఉపయోగం లేని ఇన్‌స్టా ఫాలోవర్స్ కాదు' అంటూ ఘాటుగా స్పందించింది పూజా హెగ్డే.



## డ్యాన్స్.. నా ఫిట్‌నెస్ మంత్రం

బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటి జాన్వీ కపూర్. దక్షిణాది చిత్రసీమలో మరో అడుగు వేసింది. దేవరతో టాలీవుడ్ ప్రేక్షకులను అలరించిన ఈ ముద్దుగుమ్మ.. 'పెద్ది'తో పెద్ద సక్సెస్ తన బుట్టలో వేసుకుంది. ఈ చిత్రంలో అందం, అభినయంతో సత్తా చాటింది. ఈ సందర్భంగా జగదేకవీరుడి కుమారుడితో జతకట్టిన ఈ అతిలోక సుందరి కుమార్తె పంచుకున్న కార్‌వాన్ కబుర్లివి. చాలామంది కాలక్షేపం కోసం డ్యాన్స్ నేర్చుకుంటారు. నేను ఇష్టంతో నేర్చుకున్నాను. నాకు డ్యాన్స్ అంటే ఒక ఎమోషన్. శాస్త్రీయ నృత్యం అంటే మహా ఇష్టం. కథక్ నేర్చుకున్నాను. ఇప్పటికీ నృత్య సాధన కొనసాగిస్తూనే ఉన్నా. ఇది నాకు శారీరక ఫిట్‌నెస్‌తో పాటు మానసిక ఆరోగ్యాన్ని అందించింది. ఎవరైనా బరువు తగ్గాలనుకుంటే రామ్‌చరణ్‌తో కలిసి డ్యాన్స్ చేస్తే చాలు.. సింపుల్‌గా వెయిట్‌లాస్ అవుతారు. మేము మూడు, నాలుగురోజులపాటు సాంగ్ షూటింగ్ చేసినప్పుడు చివరిరోజు డ్యాన్సర్లందరూ స్లిమ్‌గా అయినట్లు నాకు అనిపించింది. అంతలా డ్యాన్స్ చేసేస్తారు. తన వేగాన్ని అందుకోవడం అంత ఈజీ కాదు. ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో డీప్‌ఫేక్, ఏఐ ఆధారిత ఫొటోలు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇలాంటి ఘటన 15 ఏళ్ల వయస్సులో నాకే ఎదురైంది. ఇంటర్నెట్‌లో లోపించిన నైతికత ఆ క్షణంలో నాకు తెలిసొచ్చింది. ఆ పీడకల ఇప్పటికీ నన్ను వెంటాడుతూనే ఉంది. మా అమ్మ సినీ ఇండస్ట్రీలో ఒక తారలా మెరిసింది. కేవలం గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా అద్భుతమైన పాత్రల్లో అలరించింది. అందుకే ఆమెకు అభిమాని కానివారంటూ ఎవరూ ఉండరు. నేను కూడా ఆమె అభిమానినే. అమ్మకు తగిన వారసురాలు అనిపించుకునే ప్రయత్నం చేస్తాను. వ్యక్తిగత జీవితాన్ని చెప్పుకొంటే కూడా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టి కొంతమంది పైశాచిక అనందాన్ని పొందుతున్నారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని నా జీవితంలో ఎదురైనా ఓ బాధాకరమైన విషయాన్ని బహిరంగంగా మాట్లాడాను. ఆ సమయంలో మానసికంగా చాలా కుంగిపోయి, కొంతకాలం మద్యం వైపు మళ్లిన విషయాన్ని కూడా నిజాయతీగా చెప్పాను. దానికి కూడా తప్పుడు ప్రచారం చేశారు. పాడ్‌కాస్ట్ నిర్వాహకులు స్పష్టత ఇచ్చేలోపు ఆ అబద్ధం ప్రపంచమంతా పాకిపోయింది. నాకు తెలుగు రాకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడ్డాను. పెద్ది షూటింగ్ ప్రారంభంలో తెలుగు డైలాగులు చెప్పడానికి పెద్ద పెద్ద కసరత్తులే చేశాను. ఆ టైంలో రామ్‌చరణ్ నాకు ఎంతో సహకరించారు. డైలాగులు నేర్పిస్తూ నాలోని కంగారును పోగొట్టారు. ఆయన సెట్‌లో బుద్ధుడిలాగా ప్రశాంతంగా ఉంటారు. టాలీవుడ్‌లో ఇది రెండో సినిమా అయినా రామ్‌చరణ్ సహకారం వల్లే నా నటన మెరుగైంది.



## మళ్లీ అలాంటి పాత్రల కోసం ఎదురుచూస్తున్నా..

### మనసులోని కోరిక బయటపెట్టిన కీర్తి సురేశ్

ఖవవతీస్త్రఎ రాబతీవంష్ట్ర । దక్షిణాది చిత్రసీమలో అందం, అభినయంతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న కథానాయిక కీర్తి సురేశ్. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆమె, తాజాగా తన సినీ ప్రయాణం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా 'మహానటి'లాంటి పాత్రలు మళ్లీ చేయాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి సురేశ్, తన కెరీర్‌లో అత్యంత కీలకమైన చిత్రంగా నిలిచిన 'మహానటి' గురించి మాట్లాడారు. ఆ సినిమా తన జీవితాన్ని పూర్తిగా మార్చేసిందని, నటిగా తనకు కొత్త గుర్తింపును తీసుకొచ్చిందని చెప్పారు. ఇప్పటికీ ఆ చిత్రాన్ని గుర్తు చేసుకుంటే ఎంతో భావోద్వేగానికి గురవుతానని తెలిపారు.

దివంగత మహానటి సావిత్రి జీవితకథ ఆధారంగా తెరకెక్కిన 'మహానటి' చిత్రంలో నటించే అవకాశం వచ్చినప్పుడు మొదట చాలా భయపడ్డానని కీర్తి గుర్తుచేసుకున్నారు. కెరీర్ ప్రారంభ దశలోనే అంతటి గొప్ప నటీమణి పాత్రను పోషించడం చాలా పెద్ద బాధ్యతగా భావించానన్నారు.

### అభిమానులను హెచ్చరించిన

## హీరోయిన్ మీనాక్షి చౌదరి

'లక్కీ భాస్కర్' సినిమా ఘనవిజయంతో టాలీవుడ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న కథానాయిక మీనాక్షి చౌదరి తాజాగా ఒక పెద్ద సైబర్ మోసంపై స్పందించారు. తన పేరుతో కొందరు కేటుగాళ్లు ప్రజలను, అభిమానులను బురిడీ కొట్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆమె గుర్తించారు. తనలా నటిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఒక గుర్తుతెలియని వ్యక్తి వ్యవహారాన్ని సోషల్ మీడియా వేదికగా బయటపెడుతూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సదరు నకిలీ వ్యక్తి వాడుతున్న ఫోన్ నంబర్‌ను స్క్రీన్ షాట్ తీసి తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో మీనాక్షి పోస్ట్ చేశారు. ఈ నంబర్ నుండి ఎవరికైనా మెసేజ్‌లు లేదా ఫోన్ కాల్స్ వస్తే నమ్మవద్దని, వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేసి రిపోర్ట్ చేయాలని కోరారు. అది తన నంబర్ కాదని స్పష్టం చేసిన ఆమె, ఈ మోసాన్ని సకాలంలో గుర్తించి తన దృష్టికి తీసుకువచ్చిన నెటిజన్లకు, అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇక సినిమాల విషయానికి వస్తే, మీనాక్షి చౌదరి ప్రస్తుతం టాలీవుడ్‌లో వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. అందులో ముఖ్యంగా అక్కినేని నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న 'వృషకర్మ' చిత్రంపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీక్ దండు దర్శకత్వంలో మైథలాజికల్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.

